Reg. No. 1118.
విడిపత్రిక ఒక అణా.
ఆంధ్రపత్రిక
316456
Founder; K. NAGESWARA ROW
VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, SUNDAY, 6-5-1945 No. 30

పశ్చిమోత్తర జర్మనీలో ప్రతిఘటన ముగింపు

సంధి షరతులకు నాజీ నియంత అంగీకారము

స్ఫీర్ ప్రకటన అంతరార్థం

యుద్ధం ముగిసినదని - లండన్‌లో వదంతులు

లండన్, మే 4: జర్మనీ లొంగుబాటును గురించి రకరకాల కథలు వ్యాపిస్తూ వున్నవి. సామాన్యప్రజలు యూరప్‌యుద్ధము ముగిసిపోయినట్లే భావిస్తూ ఉన్నారు. అధికారవర్గములు మాత్రం ఆఖరివర్తమానమును నిరీక్షించుచూ ఉన్నారు. జేమరసుగా జర్మనీ లొంగిపోయినదని ప్రకటించడానికి ప్రధాని చర్చిల్ సిద్ధంగానే ఉన్నాడు. జర్మనీనుంచి వచ్చేవార్తలూ యుద్ధం ముగిసిపోయినట్లే తెలుపుతూ ఉన్నవి. జర్మనీసేనావాహినులు నిర్విబంధంగా, పూర్తిగా అన్ని మిత్రరాజ్యాలకూ, ఏకంటలో సైనా లొంగిపోవచ్చును. పోరాడవలసినరంగం గాని, కాపాడవలసిన శ్రేణిగాని ఏమీ మిగల్లేదు. శత్రుసైనికులకు అని రాయిటర్ ప్రత్యేక విలేఖరి డూన్ కంప్‌బెల్ వ్రాస్తూ ఉన్నాడు. సైనికులు తమ దుస్తులను మార్చుకొని ఆయుధాలను చేతబట్టి పౌరదుస్తులను ధరించి మిత్రమండలి జైయిలు మకాములను వదుస్తూ ఉన్నారు.

అసలు జర్మనీ "బేషరతుగా లొంగిపోవడానికి చేసిన సూచనలు మిత్రనాయకుల అధీనములో ఉన్నాయి" అని లండన్‌లో విషయజ్ఞులు భావించుచూ ఉన్నారని యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తూ ఉన్నాడు.

ధర్మకర్తృత్వం భారతదేశానికి వర్తించదు"

బ్రిటిష్ వలస శాఖామంత్రి హామీ

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 4: అంతర్జాతీయ ధర్మకర్తృత్వ విధానాన్ని గురించి బ్రిటిషుప్రభుత్వం తయారుచేసిన ముసాయిదా వివరాలను గురించి బ్రిటిషువలసరాజ్య శాఖామంత్రి క్రాన్‌బోర్న్ ప్రభువు పత్రికాప్రతినిధులకు ఇలా తెలియజేశారు: "భారతదేశం ఈ ధర్మకర్తృత్వ విధానం కిందికి రాదు."

భారతీయ విలేఖరి ఇలా ప్రశ్నించాడు: "ధర్మకర్తృత్వ సూత్రాలను భారతదేశానికికూడా వర్తింపజేయాలని బ్రిటిషు ప్రభుత్వం వారి ఉద్దేశమా?"

"భారతదేశం వెనుకపడివున్న రాజ్యాలతరగతికి చెందదని చెబుతున్నాను నామాట నమ్మండి," అని క్రాన్‌బోర్న్ ప్రభువు ప్రత్యుత్తరమిచ్చాడు.

ఐ. సి. ఎస్. ఉద్యోగి బర్తరపు అక్రమం

ఫెడరల్ కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 4: ఐ. సి. ఎస్. ఉద్యోగియైన ఐ. యం. లాల్‌ను ఉద్యోగం నుంచి బర్తరపు చేయడం అక్రమమని ఫెడరల్ కోర్టులో అధిక సంఖ్య న్యాయమూర్తులు యీ దినం తీర్పు యిచ్చారు. ప్రధాన న్యా॥ సర్. పాట్రిక్ స్పెన్స్, న్యా॥ జఫరుల్లాగార్లు లాహోరు హైకోర్టు తీర్పుపై ఇండియా కార్యదర్శి దాఖలు ...

బేషరతుగా శత్రుసేన లొంగుబాటు

మాంట్గమరీతో నాజీసేనాని సంప్రతింపులు

పారిస్, మే 4: వాయవ్య జర్మనీలో జర్మన్ల ప్రతిఘటన పూర్తిగా సమసిపోయింది.

హాలెండ్, వాయవ్యజర్మనీ, డెన్మార్కు, హెలిగోలాండ్, ఫ్రీజియన్ దీవులలోని జర్మన్‌సేనలు శనివారంనాడు 8 గంటలకు 21-వ సైన్యానికి లొంగిపోయాయని ఫీల్డుమార్షల్ మాంట్గమరీ జనరల్ ఐసెన్‌హోవర్‌కు కబురుచేశారు.

మాంట్గమరీ హెడ్‌క్వార్టర్సుల సమావేశానంతరం ఈ లొంగుబాటు జరిగింది.

ఫీల్డ్‌మార్షల్ మాంట్గమరీ 21-వ సైన్య రంగంలో 10 లక్షలమంది జర్మన్లు లొంగిపోయారు. 1918 తర్వాత ఇంతమంది జర్మన్లు లొంగిపోవడం ఇదే మొదలు.

ఇటు ఈ లొంగుబాటూ, అటు ఇటలీ, పశ్చిమ ఆస్ట్రియాలలో జరిగిన లొంగుబాటూ కారణంగా పడమటను మిత్రసేనలతో పోరాడేందుకు జర్మన్‌సేనలు లేకుండాపోయాయి. నార్వేలో మాత్రం నామ్‌కావాస్తే పోరాటం జరుగవచ్చు.

జర్మన్ నౌకా సేనాధిపతి జనరల్ అడ్మిరల్ ఫాన్‌ఫ్రీడ్ బర్గ నాయకత్వాన కొందరు వ్యక్తులు వచ్చి తనకు ముందటి సైన్యాన్ని, బ్రిటిష్ రెండవ సైన్యాన్ని ఎదిరిస్తున్న జర్మన్ భూ, నౌకా, విమానబలాలు బేషరతుగా లొంగిపోయినట్లు ఇవ్వాళ ...

ఫీల్డ్‌మార్షల్ మాంట్గమరీ

హిట్లరు ఇంకా ప్రేమ పాత్రుడే

లండన్, మే 3: డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక విలేఖరి, హిట్లరు మృతివార్తపై అక్కడి జర్మన్లలో ఓటు తీసుకోగా 100 కి 90 మంది ఆ వార్త విన్నామన్నారు. మిగతా 10 మంది మిత్ర విమానాల బాంబులవల్ల కరెంటు లేక రేడియోలు పని చెయ్యక ఆ సంగతే వినలేదన్నారని వ్రాస్తున్నాడు. అతను నిజంగా చచ్చిపోయాడంటారా అంటే 100 కి 60 మంది అవునన్నారు. ప్రచ్ఛన్నంగా బ్రతకటానికి హిట్లరూ, హిమ్లరూ కలిసి వేసిన ఎత్తు ఇది అనీ నమ్మరానివనీ 30 మంది అన్నారు. పదిమంది ఏమేమీ చెప్పలేమన్నారు.

... 100 కి 65 మంది విచారిస్తున్నామన్నారు. 35 మంది ...

28 ఏండ్ల వయసువాడు, గాయపడిన ఒక సైనికుడు ఇలా అన్నాడు: "నేను విచారపడుతున్నా. జర్మను ప్రజ అతన్ని ఇంకా ప్రేమిస్తోంది." (గ్లోబ్)

శాన్‌ఫ్రాన్సిస్కో సభలో చిన్న పెద్దరాజ్యాల ఘర్షణ?

డంబార్టన్ ఓక్సు ప్రణాళికకు 80 సవరణలు

భారతదేశం గురించి ఆస్ట్రేలియా ప్రతినిధి ప్రతిపాదన

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 4: అంతర్జాతీయ శాంతిస్థాపన సంఘంలో తమ ప్రాబల్యాన్ని ఎక్కువ చేసుకోవాలని చిన్నరాజ్యాలు కనబరుస్తున్న తాపత్రయాన్ని నాలుగు అగ్రరాజ్యాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి పాల్ రాంక్లిన్ తెలియజేస్తున్నాడు.

ఆంథొనీ ఈడెన్, ఎడ్వర్డ్ స్టెటినియస్, మొలటోవ్, సూంగ్ వీరు నల్గురూ ఈరోజు చాలాసార్లు సమావేశమైనారు. డంబర్టన్ ఓక్సు ప్రణాళికపైవచ్చిన ...

బ్రిటను టర్కీ ఒడంబడిక

లండన్, మే 4: బ్రిటను టర్కీల మధ్య ఒక వాణిజ్య ఒడంబడిక యీవాళ విదేశాంగ కార్యాలయంలో సంతకం గావింపబడెను. (రాయిటరు)

"ఫాసిజంతో పాటు సామ్రాజ్యవాదంకూడా సమసిపోతేనే ప్రపంచశాంతి"

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 4: శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో పాల్గొంటున్న ...

సర్ ఫిరోజ్ ఖాన్‌కు గాంధిజీ సమాధానం

కాంగ్రెస్‌పై ఆరోపణ ఖండన

చేతనైతే పండిట్ నెహ్రూ చెరవిడిపించమని హెచ్చరిక

మహాబలేశ్వర్, మే 4: "నెహ్రూ నాయకుడుగా ప్రజాసేవ చెయ్యటానికి ముందుకు రాకపోవటానికి నేనే అడ్డువస్తున్నానని సర్ ఫిరోజ్‌ఖానుగారు శాన్‌ఫ్రాన్‌సిస్కోలో చెబుతున్నారు. నెహ్రూ ఇచ్ఛానుసారం ప్రజాసేవ చెయ్యలేకపోవటానికి భారతప్రభుత్వమే అడ్డుగావున్నదని నేనంటున్నా. నూన్‌గారి మనోభిలాష నెరవేరాలంటే నెహ్రూను, సహచరులను విడిపించండి లేదా రాజీనామా ఇస్తానని నూన్‌గారిని భారతప్రభుత్వానికి చెప్పమనండి. నా వర్తాని వాటిఖిఇస్తా. ఇంతకూ నేనూ నెహ్రూ మిత్రులంకాని విరోధులంకాము. స్వాతంత్ర్య సాధనవిషయమై మాకు భేదమేలేదు. నాతర్వాత అతడే నాయకుడని మున్నెన్నడో చెప్పానని నూన్‌గారికి తెలియదు కాబోలు. ప్రజాసేవా ప్రపంచం, ప్రపంచమంతటి సువిశాలమైంది. అందులో సమ్మర్దమనే శబ్దం వినరాదు. ఎందరో ప్రజాసేవకులకు అందు తావుండి." అని గాంధీమహాత్ముడు సర్ ఫిరోజ్‌ఖాన్‌గారు శాన్‌ఫ్రాన్‌సిస్కోలో చెప్పినదానికి సమాధానంగా ప్రకటిస్తూ చెప్పారు.

గాంధీ మహాత్ముడు ఇల్లా ప్రకటిస్తున్నాడు:—

సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ శాన్‌ఫ్రాన్‌సిస్కోలో ఉపన్యాసం గా మాట్లాడిన వార్తలు చెబుతున్నాయి.

"బర్మాను ఆక్రమించుకుంటూ జపాను వాళ్లు ఇండియాపైకి వచ్చేసమయంలో మహాత్మాగాంధిపార్టీ ఏజెంట్లు 332 రైలు స్టేషన్లను, 945 పోస్టాఫీసులను నష్టం కలిగించి పాడు చేశారని సర్ ఫిరోజ్ ఖాన్ గారు చెప్పారు. బ్రిటను ఓడిపోయిందని నమ్మినందువల్లా, జపాను ...

పనికి అణుమాత్రమైనా ఆధారంలేదు. ఈ సమయంలో నూన్‌గారు మళ్లీ ఆమాటలు తేవటం నాకు కొంత ఆశ్చర్యంగా ఉంది. బ్రిటిషువారికి తీవ్రమైన అపజయాలు కలిగినప్పుడుగూడా "ఓటములవల్ల బ్రిటిషువారి ధైర్యము విలోలమయ్యేది కాదు. తప్పులు చెయ్యటం వారికి సంతోషం. చేసిన తప్పే మళ్లీ చెయ్యటానికి ఆలోచింపరు. అప్పటికిగాని తెలిసిరాదు" అని నేను పదే చెప్పానని ఆయన తెలుసుకోవటం మంచిది.

... కాంగ్రెసు అధికారం ఇచ్చింది. ఆ అస్త్రం అప్పుడు నావద్దనే ఉంది. నేనేమి చెయ్యటానికిముందే, సూచనలు చెయ్యటానికి వ్యవధిలేకుండానే నన్ను ప్రభుత్వంవారు పట్టుకుపోయారు. అందు

2 వ పేజీ చూడుడు

'ఒంటివాడ నేను'

గంటలపంచాంగం

పార్థివ సం॥ నిజవైశాఖ బ॥ నవమి
1945 సం॥ మే 6 ఆదివారం
[illegible] 5-20 [illegible] 10-47 వర్జ్యం [illegible] 5-50 ము 7-11 కు.
బ॥ దశమి మే 7 సోమవారం
[illegible] 3-21 [illegible] 3-39 వర్జ్యం 3-41 ము 5-11 కు.

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ నిజవైశాఖ బ॥ నవమి
ఆదివారము

బర్మా యుద్ధం

పదారేకిండట జపాను సైనికులు ఇండియా సరిహద్దుపైన నిలిచి ఈ దేశంలో అడుగు పెట్టేందుకు సిద్ధంగావుండినారు. ఒక్క సంవత్సరంలో ఈ పరిస్థితి తల్లక్రిందులుగా మారిపోయింది. భారత దేశపు దండయాత్ర తప్పిపోయింది సరికదా, బర్మా పునరాక్రమణ కొద్ది కాలంలోనే ముగిసిపోయేట్టు కనిపిస్తున్నది. మొన్నటి రోజున బర్మా ముఖ్యపట్టణమైన రంగూను మిత్రవశమైంది. 'రంగూను' అన్న మాటకు 'యుద్ధం ముగిసినది' అని అర్థమట! నిజానికి రంగూను స్వాధీనమవటంతో బర్మాయావత్తూ మిత్రవశమైనట్టే. మూండలే పట్టుపడిన పిమ్మట రంగూను చేరేవరకు మిత్రసైన్యాలు శరవేగంతో నిరాటంకంగా పురోగమించినవి. అద్భుతమైన ఈ విజయానికి బాధ్యులైన 14 వ సైన్యంలో మూడింట రెండుపాళ్లు భారతీయ యోధులున్నారు. రంగూను చేరుకునే లోపల మిత్ర పురోగమనాన్ని అరికట్టేందుకు గానీ, రంగూను నగరసంరక్షణకు గానీ జపానువారు పట్టుదలవహించి పోరాడలేదు. ప్రధాన రేవు పట్టణమవటంచేతనూ, రైలు మార్గాల కలయికగా కేంద్రస్థానమైన౦దునూ, రంగూను తమ చేతులలో బడటం మిత్రరాజ్యాలకు మిక్కిలి లాభకరం. హిందూ మహాసముద్రంలో జపాను నౌకాబలం ముణిగి పోయింది. అండమాను, నికోబరు ద్వీపాలు తరుచు మిత్రబాంబరులకు గురిచేయబడుతున్నవి. బర్మా విజయంతో మిత్రులు అచిరకాలంలోనే మలయా ముట్టడికి నలుమైపులనుంచి సన్నాహాలు చేయవచ్చు. అనాయాసంగా రంగూనును మిత్రులచేతికి వొప్పగించి తొలగిపోయిన జపాను మలయా సింగపూరుల సంరక్షణ నిమిత్తం ఎంతటి పట్టుదల వహిస్తుందో ముందు ముందు చూడవలసి వుంటుంది. ఏది ఏమయినప్పటికీ, ఐరోపాలో మిత్ర విజయంతో జపాను యుద్ధగతిలో ముందు రాబోతున్న మార్పులకు బర్మాయుద్ధాన్ని సూచనగా గ్రహించవచ్చు.

బర్మా రాజకీయ భవిష్యత్తును గురించి బ్రిటిషుప్రభుత్వంవారింతవరకు అసందిగ్ధమైన ప్రకటన ఏమీ చేయలేదు. పార్లమెంటులోని కొన్ని కన్సర్వేటివుసభ్యులు కొంతకాలం [illegible] చేసిన ప్రకటనబట్టి [illegible] ఏడాది [illegible] సంవత్సరములు ఫాయిదా [illegible] నినారు. భారత దేశంతో [illegible] బర్మావారు కూడ సత్వర [illegible] స్వాతంత్ర్యంతో గాని తృప్తిచెందరు. కామన్సుసభ వారు [illegible]

[illegible] పరిస్థితులనూ గుర్తించి [illegible] బ్రిటిషు వారు [illegible] ప్రజాభీష్టాన్ని తృప్తిపరుస్తారని ఆశిస్తున్నాము.

దక్షిణదేశ ఫిలింపరిశ్రమ

దక్షిణభారత ఫిలిం వాణిజ్య సంఘముయొక్క 6 వ వార్షిక సమావేశంలో ఉపన్యసిస్తూ అధ్యక్షులు శ్రీ రామబ్రహ్మంగారు దక్షిణ భారత దేశంలో ముఖ్యంగా తెలుగుఫిలిం పరిశ్రమదారుల కష్టాలను కొన్నిటిని చెప్పారు. ఉత్తర దేశంలో హిందీచిత్రాలకు 20 కాపీలు చొప్పున అనుమతించి, దక్షిణదేశ ఫిలిములకు 12 కంటె ఎక్కువ ఈయరాదని ప్రభుత్వం నిర్ణయించడంవల్ల దక్షిణ దేశ ప్రొడ్యూసరులు ఏవిధంగా నష్ట పడుతున్నదీ స్పష్టపరిచారు. విశాలమైన ప్రాంతమూ, ఎక్కువ కేంద్రాలూ, హెచ్చు జనాభా వుండటంచేత హిందీఫిలిములకు అధికలాభాలు రావటానికి అవకాశ మెప్పుడూ వుండనే వున్నది. ఈ సౌకర్యాలు తక్కువగావుండి, అందుమూలంగా రాబడి కూడా తక్కువై వుండే దక్షిణ దేశపు చిత్రాలకే ప్రభుత్వం వారు ప్రత్యేకమైన ఆదరణ చూపటం అవసరం. అటువంటిది, హిందీవారితో సమానాదరణ చూపకపోగా, ఈ విభేదం వల్ల దక్షిణదేశపు పరిశ్రమ దారులను నిరుత్సాహపరచి ప్రభుత్వం వారు ఉద్దేశపూర్వకంగా గాని, అనుద్దేశపూర్వకంగా గాని ఈ ప్రాంతపు ఫిలింపరిశ్రమకు అపకారం సల్పినవారౌతున్నారు. దక్షిణ దేశస్థులు హిందీ చిత్రాలనుకూడా తయారుచేసి యావద్భారత దేశంలో ప్రదర్శించి, తమ ఆదాయాన్నీ, ఖ్యాతినీ పెంచుకోనవలెనని చాలా కాలంనుంచి మేము ఈరాష్ట్రంలోని ఫిలింపారిశ్రామికులను హెచ్చరిస్తున్నాము. దక్షిణదేశస్థులు తయారుచేసే హిందీ చిత్రాలకు ఉత్తరదేశస్థులతోపాటు ప్రభుత్వంవారు సమాన సౌకర్యాలివ్వకపోవటానికి సబబైన కారణాలేవీ కనుపించవు.

శాన్‌ఫ్రాన్సిస్కో ఉప సంఘాలలో భారతసభ్యత్వం

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 4: హిందూస్థాన్ టైమ్స్ పత్రిక (న్యూఢిల్లీ) విలేఖరి బి. శివరావు గారు అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ ద్వారా ఇలా తెలియజేస్తున్నారు:

భారతదేశ ప్రతినిధులు మిత్రరాజ్య సమావేశంలో ఏర్పాటయే వివిధ సంఘాలలో ఈవిధంగా పాల్గొంటారు: సర్ ఫిరోజ్ ఖాన్ నూన్; [illegible] బొకటం [illegible] సభ్యులు. [illegible] నిర్ణయ [illegible] వారు పాల్గొంటారు. [illegible] కమిటీలో సర్ వి. టి. కృష్ణమాచారిగారు పాల్గొంటారు. ఆర్థిక, సాంఘిక వ్యవస్థా నిర్ణయసంఘంలో సర్ రామస్వామి మొదలియార్ గారు పాల్గొంటారు. సర్ రామస్వామిగారికి వి. కె. కృష్ణమీనన్ సహాయంచేస్తారు. సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ గారు [illegible] నిర్ణయసంఘాలలో కూడా వుంటారు. వీరికి మిలటరీ మేజర్ జనరల్ [illegible] గార్లు సలహాదారులు. [illegible] ఖాన్ గారు ప్రపంచ న్యాయస్థాన నిర్ణయం సంఘాలలోనూ పనిచేస్తారు. భారతదేశానికి సభ్యత్వంలేని సంఘాలు చాలా వున్నవి.

డోనిట్జ్ ప్రభుత్వం పలాయనం చిత్తగించిందా?

పారిస్, మే 5: అడ్మిరల్ డోనిట్జ్ ప్రభుత్వం నార్వేకు పలాయనం చిత్తగించి వుంటుందని ఊహిస్తున్నారు. అంతకు ముందు డోనిట్జ్ డెన్మార్కు, నార్వేలోని జర్మన్ ప్రతినిధులతో సంప్రతించాటట.

ఇంతవరకూ జరిగిన లొంగుబాటులు డోనిట్జ్ ఇష్టంతోనే జరిగి వుంటాయనీ, సర్వసహజంగా లొంగుబాటు జరిగితే జర్మనీ కేవరకుగా లొంగిపోయినట్లవుతుందనీ అనుకొంటున్నారు.

కేంద్రశాసనసభకు క్రొత్తఎన్నికలు

డా॥ ఖరే అనుకూల్యము

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, మే 4: ప్రస్తుత గవర్నరు జనరలు కార్యవర్గ సభ్యులస్థానే ప్రస్తుత కేంద్ర శాసనసభనుండే ఎంచుకొనబడు సభ్యులను నియమించుటకు ఇండియా ప్రభుత్వ కామన్సుల సంబంధశాఖా సభ్యులగు డా॥ ఖరేగారికి సమ్మతముకాదు. కేంద్ర శాసనసభకు క్రొత్త ఎన్నికలు జరిపిన పిమ్మట, ఆ సంస్థయందలి ప్రజాప్రతినిధి వర్గములనుండి కొందరిని ఎంచుకొని రాజప్రతినిధి కార్యవర్గమును పునర్నిర్మించుట తనకు పరమ సమ్మతమని నేడు డా॥ ఖరే గారు నాతో ప్రసంగించుచు చెప్పిరి. ప్రస్తుత కేంద్ర శాసనసభ ప్రజాభిప్రాయమును వెల్లడించదని వారి యభిప్రాయము. కార్యవర్గమునకు ఎక్కువ అధికారము లొసంగినయెడల వారిని సంతోషపూర్వకముగా అంగీకరించ దలచెదనని ఆయనభావము. దేశలు ప్రభుత్వ దేవలకు దేశీయ రాజకీయ వాయుమార్గసంబంధమగుట ఇంగ్లండు పల్లె లేదనియు, సర్వసైన్యాధిపతితో కలిసి బ్రిటిషు ప్రభుత్వముతో ఆయన వసతులను చర్చించుచుండవచ్చునని డా॥ ఖరేగారు తలచుచున్నారు.

తనతోటి కార్యవర్గ సభ్యుడగు సర్ ఏ. రామస్వామి మొదలియారుగారు శాన్‌ఫ్రాన్సిస్కో సభలో వెలిబుచ్చిన భావములను డా॥ ఖరేగారు ఆమోదించుచున్నారు. "ప్రతి జాతీయవాదియు వానిని ఆమోదించును. ఆయన చెప్పిన ఒక్కొక్కవాక్యము విషయమున మాత్రము భేదాభిప్రాయమునకు తావు కలదు. ప్రపంచములో యిప్పుడు స్వాతంత్ర్యంకంటె పరస్పరాధారమే ప్రధానమైనదిగా కనిపించుచున్నది' అని సర్ రామస్వామిగారనిరి. కాని వివిధ దేశము వారు పరస్పరము ఒండొరులపై ఆధారపడవలసినయెడల ప్రతిదేశమునకు కొంత స్వాతంత్ర్యము అవసరము. మిత్రులు పరస్పరము సహాయము చేసికొనగలరు. యజమాని భృత్యుడు యెల్లప్పుడు పరస్పర సహాకారభావమున మెలంగజాలరు' అని డా॥ ఖరేగారు చెప్పిరి.

ద. ఆఫ్రికానుండి భారతదేశమునకు వచ్చు ఐరోపీయుల విషయమున ప్రతీకార శాసనమును అమలుచేయుచున్నందుకు డా॥ ఖరేగారు గర్వించుచున్నారు. వలసరాష్ట్రములయందలి భారతీయుల స్థితి ఆయనకు సంతృప్తి గొల్పుచున్నట్లు కనబడదు. సర్ రామస్వామి, ఫీల్డుమార్షల్ స్మట్సుగార్ల సంభాషణలవల్ల యేదో కొంత ప్రయోజనము కలుగునని ఆయన తలంచుచున్నాడు. 'పట్టంవ్యారా ద. ఆఫ్రికా భారతీయులు నివసించు ప్రాంతములను ప్రత్యేకించుపద్ధతి రద్దుకావలెనని విషయమై భారతప్రజలును, ఇండియా ప్రభుత్వమువారును ఏకాభిప్రాయులైయున్నారు. [illegible] తూర్పు ఆఫ్రికా భారతీయుల పరిస్థితులను అభివృద్ధిచేయ ఇండియా ప్రభుత్వమువారు శక్తివంచనలేకుండ ప్రయత్నించుచున్నారు' అని ఖరేగారనిరి.

బర్మాను తిరిగి జయించిన తరువాత ఆ దేశములో ఐరోపీయులకు గల సౌకర్యములు భారతీయులకు వుండవలెనని డా॥ ఖరేగారు ఆశించుచున్నారు. సైనికుల దేశంలో కొంతమంది ఐరోపీయవర్తకులు బర్మాలోనికి ప్రవేశింపనిచ్చినందుకు [illegible] ఆక్షేపణలు వచ్చెనని ఆయనచెప్పుచున్నారు.

ప్రతిఘటన ముగింపు

1 వ పేజీ తరువాయి

[illegible] బజ్జలు కట్లజంబడి చాటుచాటూ నీళ్లు కొరకై. భోజనాలైనతర్వాత మాంట్గమరీ వాళ్లని పిలిపించి తన అంగీకారం తెలిపారు.

ఎమ్డెన్, విల్హెల్మ్ షావెన్ ప్రాంతాలలో లొంగుబాటు

ఎమ్డెన్, విల్హెల్మ్ షావెన్ ప్రాంతాలలోని జర్మన్ సైనికులు లొంగిపోయినట్లు తెలిపే ప్రకటన త్వరలో వెలువడుతుందని జర్మన్ రేడియోలో చెప్పారనీ, ఆ ప్రకటనపై ఆ ప్రాంతపు జర్మన్ సేనాపతి చేత అడ్మిరల్ బేయర్ విరచనం [illegible] ప్రత్యేక విలేఖరి వ్రాశారు.

డెన్మార్కు, నార్వేలలో ప్రధాన చర్చలు

జర్మనులు, డెన్మార్కు, నార్వేలలో చాలా ప్రధానమైన చర్చలు జరుపుకొంటున్నట్లు జర్మనీ క్రొత్త ఫ్యూరర్ డోనిట్జ్ ప్రకటనను బట్టి తెలుస్తోంది. అక్కడి జర్మనులు ఏవిధంగా ప్రవర్తించాలో డోనిట్జ్ స్వయంగా సూచించాడట. 'డెన్మార్కు స్వతంత్రసంఘంవారు, డెన్మార్కులోని జర్మన్ సాగరులూ, సేనలూ, మిత్రరాజ్యాలకు లొంగిపోవాలనీ, ఆనుధాలు కిందపెట్టి చెల్లాచెదరాలు నివసించాలనీ' దని హెచ్చరించారు.

ప్రిస్కో సభ

1 వ పేజీ తరువాయి)

[illegible] వివాదాస్పదమైన [illegible] ప్రతినిధుల ప్రతినిధి లండన్ ప్రభుత్వం [illegible] ప్రతినిధులతో [illegible] సంప్రతింపులు జరుగుచున్నవనికూడా తెలుస్తున్నది. డంబర్టన్ ఓక్సు ప్రణాళికలో చేయవలసిన ప్రధానమార్పుల విషయమై నలుగురు అగ్రరాజ్య ప్రతినిధులలోనూ ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలుస్తున్నదని శాన్‌ఫ్రాన్సిస్కో నుండి [illegible] తెలియజేస్తున్నాడు:

డంబర్టన్ ఓక్సు ప్రణాళిక సవరణలను గురించి [illegible] జరిగిన సంప్రతింపులు చాలా సంతృప్తికరంగా నడిచినట్లు అమెరికా విదేశాంగమంత్రి ఎడ్వర్డ్ స్టెటినియస్ తన మిత్రులకు తెలియచేశాడు.

దాదాపు 80 సవరణలు

డంబర్టన్ ఓక్సు ప్రణాళికకు దాదాపు 80 సవరణలను ప్రతిపాదించారని అసోసియేటెడ్ ప్రెస్ వార్త. అట్లాంటిక్ ప్రణాళికలోని చతుర్విధ స్వాతంత్ర్యాలను చేర్చటం అవసరమని అమెరికా ప్రతినిధి ప్రతిపాదించారు. శాంతి రక్షణకు అవసరమైన కీలక స్థానాలపై ధర్మకర్తృత్వ సూత్రాన్ని [illegible] ధర్మకర్తృత్వ విధానం విషయమై బ్రిటను, అమెరికాల మధ్య కొన్ని భేదాభిప్రాయాలు కల్పించినవి. [illegible] పరిష్కారం [illegible] భేదాభిప్రాయాలు [illegible] ధర్మకర్తృత్వ పాలన కింద వుంచవలసిన ప్రాంతాలను మిలిటరీ ప్రాధాన్యం కలవానినిగా, మిలిటరీ ప్రాధాన్యం లేనివానినిగా విభజించవలసి వుందని బ్రిటనువారి వాదన. పాలస్తీనా మొదలైన మాండేటరీ రాజ్యాలను అంతర్జాతీయ ధర్మకర్తృత్వం కింద వుంచరాదని కూడా వారి సంకల్పం.

'ఇండియా: ఫిలిప్పీన్స్' ఇవాట్ అభిభాషణ

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి డా॥ ఇవాట్ డంబర్టన్ ఓక్సు శాంతి ప్రణాళికలో కొన్నింటి సవరణలను ప్రతిపాదించాడు. అవి "భారతదేశం, ఫిలిప్పైన్ దీవులు స్వతంత్రాన్ని పొందబోతున్నవి. [illegible] అంతర్జాతీయ తగాదాల విషయంలోనూ, శాంతి ఆచరణ విషయంలోనూ పెద్దరాజ్యాల 'వీటో' అధికారం పోవాలి. [illegible] రాజ్యాలకుకూడా శాంతిస్థాపన సంఘంలో స్థానం వుండాలి. [illegible] ధర్మకర్తృత్వ విధానాన్నికూడా డా॥ ఇవాట్ ప్రతిపాదించాడు. (అ. అ. ప్రెస్)

పత్రికా ప్రతినిధుల సమావేశంలో డాక్టర్ ఇవాట్ ఇలా తెలియజేశాడని రాయిటరు వార్త. పసిఫిక్ రాజ్య భద్రతకు ఉత్తర పసిఫిక్‌లోని జపాను మేండేటరీ దీవులపై అమెరికా అధికారం వహించటం అవసరం. [illegible] దక్షిణం [illegible] దీవులపై అమెరికన్ ఆస్ట్రేలియా, న్యూజీలెండు, హాలెండు దేశాలు సమిష్టి ఆధిపత్యం వహించవలసి వుంచిన.

సిరియా వైఖరి

అట్లాంటిక్ ప్రణాళికలోని షరతుల ప్రకారం ప్రపంచ శాంతి ప్రణాళికలో చేర్పవలసిందని సిరియా కోరుకుంటుందని అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ వార్త. అంతర్జాతీయ తగాదాలను పరిష్కరించటానికి ప్రపంచ న్యాయస్థాన సౌకర్యమైనది కూడా ఏర్పాటు అవసరమని సిరియా సూచించింది. ఈ న్యాయస్థానం అసెంబ్లీ [illegible] సన్నిహితంగా పనిచేయవలసి వుంటుంది.

న్యూజీలెండు వాదన

ప్రపంచ శాంతిస్థాపన సంస్థలోనున్న రాజ్యాల అధికారాలను ఎక్కువచేయాలని న్యూజీలెండు ప్రతిపాదిస్తున్నది.

ఫ్రాన్సుకు అహ్వానం

మిత్రరాజ్య సమావేశ నిర్వాహకత్వంలో పాల్గొనవలసిందని నాలుగు అగ్రరాజ్యాలు ఫ్రాన్సును కూడా ఆహ్వానించినవని అధికారపూర్వకంగా తెలుస్తున్నది. ఇంతమాత్రంచేత ఫ్రెంచి ప్రతినిధి [illegible] సమావేశాలకు అధ్యక్షత వహించవలసి వుంటుంది; కాని, అగ్రరాజ్య ప్రతినిధులు [illegible] పాల్గొనవచ్చు.

బెర్చ్‌టెస్‌గాడెన్‌ను మిత్రసేనలు స్వాధీనపరచుకొని, క్షేమనిక్షేపం చేసినాయి.

ఐసెన్‌హోవర్ ప్రకటన

జర్మనులు ఇప్పటికే [illegible] ఇంకా లొంగక పోవటం మంచిది కాదని ఐసెన్‌హోవర్ ప్రకటించాడు.

మరికొన్ని జర్మన్ సేనల లొంగుబాటు

ఇటలీలో మిత్ర సప్తమసైన్య ప్రవేశం

పారిస్, మే 4: అమెరికన్ సప్తమ సైన్యం బ్రెన్నర్ కనుమద్వారా ఇటలీలో ప్రవేశించింది. యుద్ధవిరామ ప్రకటనపై సంతకాలు చేయకపూర్వమే ఇటలీలో యుద్ధవిరామం జరగలేదు; యుద్ధవిరామాలు తెలుపుతున్నవి. ఏ విధమైన విజయోత్సవాలు కూడా జరగలేదు. ఇన్స్‌బ్రుక్ అమెరికనుల వశమైంది. ఇటలీలో ప్రవేశించిన అమెరికన్ సేనలు పంచమ సైన్యాన్ని కలుసుకున్నవి.

కీల్ ద్వీపకల్పంలో యుద్ధం సాగుతున్నది. పోర్ట్ బగ్గలోని జర్మనులు బేషరతుగా లొంగిపోయారు. విల్‌హెల్మ్‌స్ హావెన్ లో ప్రవేశించిన పోలిష్‌సేనలు ఏవిధమైన ప్రతిఘటననూ ఎదుర్కొనలేదు.

క్రైస్టలొంగుబాటు

జర్మన్ సేనాని ఫీల్డ్‌మార్షల్ షోర్నర్ ఆధ్వర్యంలోని జర్మన్ సేనలను [illegible] మిత్రసేనలకు లొంగిపోయారు.

జర్మన్ 9-వ, 12 వ సేనా భాగాలు లొంగిపోయినవి.

ఎల్బీ లోయలోవున్న ఒక్క డ్రెస్డెన్ నగరం మాత్రం ఇంకా మిత్రవశంకాలేదు. ఇది శాక్సనీరాజధాని జనాభా 7,00,000.

శాక్సనీ సైలీషియా, చెకోస్లోవేకియా ఈశాన్యభాగాలలో ఇప్పటికీ దాదాపు 25 లక్షలమంది జర్మనులు లొంగకుండా పోరాడుతున్నారని రాయిటర్ యుద్ధ విశేషక సీసూన్ అభిప్రాయపడుతున్నారు.

డోనిట్జ్ అంగీకారం

1 వ పేజీ తరువాయి

వర్గాలతో సంబంధం పోయింది. హిట్లర్ అంత్యదశలో హిమ్లర్ అక్కడ లేనందువల్ల ఆయన స్థితి మరీ క్లిష్టమైంది. గోరింగ్ నిర్బంధంలో ఉన్నాడని కొందరి అభిప్రాయం.

గోబెల్సు జీవించివుంటే, అడ్మిరల్ డోనిట్జ్‌తో చేరితే నాజీ సేనలు [illegible] పోరాడవచ్చును.

కాని నిముష నిముషానికి జర్మన్ సైనిక వర్గాలు మిత్రసేనలకు లొంగిపోతూ ఉన్నట్టు వార్తలు వస్తున్నవి. నార్వేలోనూ [illegible] జాగ్రత్తగా వుండే [illegible] ఉన్నా జర్మన్ లొంగుబాటుకు [illegible] ప్రారంభించారు.

బ్రిటిష్ అమెరికన్ సైనికులకు నాజీ సేనలు క్రమక్రమంగా లొంగిపోవటంవల్ల [illegible] కొంతకాలం ప్రతిఘటన సాగించవచ్చు [illegible] జర్మన్ సైనికులున్నా గ్రహించివారని చెప్పవచ్చును.

ఇంటనే యుద్ధం ముగిసిపోయినట్లు మిత్రరాజ్య అధికారప్రకటన వెలువడక పోవచ్చుననికూడా కొందరు భావించుచున్నారు. జర్మనీకి ఇంకా వివిధ ప్రాంతాలలో దాదాపు ఒకపదియారాబోట్లు ఉన్నాయనీ అవి అన్ని మొత్తంగా మిత్రసైనికాధికారులకు వప్పగించేవరకు జర్మనీసంధిసూచనలు మిత్రరాజ్యాలు అంగీకరింపవు అని లండన్ విషయజ్ఞులు భావించుచున్నారు.

నిన్నరాత్రి జర్మన్ యుద్ధపరికరోత్పత్తి మంత్రి స్పీర్ ప్రసంగం అసలుస్థితి అర్థం గాకుండా చేసినదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నారు. అడ్మిరల్ డోనిట్జ్ అన్ని మిత్రరాజ్యాలకూ లొంగిపోయినట్లుగా సంధిపత్రం [illegible] సంతకం కూడా పూర్తిచేసి నాజా లేక కేవలం స్వప్రయోజనం కొరకు, [illegible] అని తేల్చుకోడానికి వీలుగా సంకేతం వుంచెను.

స్పీర్ మిత్రరాజ్యాలనుగూర్చి వివరంగా ప్రసంగించలేదు. స్పీర్ జర్మన్ ప్రజకు చేసిన ఉత్తరువులు ఇందుమిందు యుద్ధవిరమణ. ఇప్పుడు మిత్రరాజ్యాలు కోరేది. ఇందువల్ల డోనిట్జ్ లొంగిపోవటానికి ప్రయత్నించుచూ ఉన్నట్లు అని తోస్తున్నది.

రాజకీయ ఆర్థిక కారణాలవల్ల లొంగుబాటు [illegible] లొంగిపోయినట్లు ప్రకటించబడకపోవచ్చు.

[illegible] జర్మనీ [illegible] లొంగిపోవాలని జర్మనీకి [illegible] ఆశ [illegible] అభిప్రాయపడుతూ ఉన్నారు.

బ్రిటిషు కన్సర్వేటివ్‌ల భయం

సోవియట్ అధికారులు బర్లిన్ లో ఒక జర్మన్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తారేమో అని బ్రిటనులో పనిచేసేవాళ్లలో ఉన్న స్వతంత్ర జర్మన్ సంఘం ఒక్క [illegible] ప్రతిష్ఠించిన పరిణామాల [illegible] బ్రిటిషు కన్సర్వేటివులు భయపడుతున్నారు.

ఆఫ్రికాలో ఖైదీల దరఖాస్తు

మరణశిక్షవారంట్లుసక్రమమే యని న్యా॥ పోలక్ అభిప్రాయం

నాగపూర్, మే 4: చిమూర్ ఆష్టి ఖైదీలకు జారీచేయబడిన మరణశిక్ష వారంట్లు అందుకు ఆధారంగాను చెప్పబడ్డ శాసనం సక్రమమైనదేనని [illegible] ఖైదీలు హెబియస్ కార్పస్ దరఖాస్తువిూద నాగపూర్ హైకోర్టు జడ్జి పోలక్‌గారు యీవాళ తీర్పు యిచ్చారు. ఇదివరలో యిరువురు న్యాయమూర్తులు జరిపిన విచారణలో న్యా॥ నియోగి గారు ఒక అభిప్రాయం వెల్లడించారు. కాని న్యా॥ [illegible] ఆ అభిప్రాయంతో ఏకీభవించలేదు.

హెబియస్ కార్పస్ దరఖాస్తుమీద న్యా॥ పోలక్ గారి అభిప్రాయం ప్రకారం [illegible] ఆష్టి ఖైదీల తరఫున దరఖాస్తును విచారణకు మే 7 వ తేదీకి వాయిదా వేయబడింది.

రవీంద్రుని జన్మదినోత్సవము

బహాబలేశ్వరులో మహాత్ముడు

జరుపును

మహాబలేశ్వరు, మే 4: 'మీరును, మీ అనుచరబృందమును డా॥ రవీంద్రనాథ ఠాగూరు జన్మదినోత్సవము జరిపెదరా?' అని యడుగగా "మే 8 తేదీన సరుదమ జన్మదినోత్సవము మనము తప్పక జరుప వలసియున్నది' అని మహాత్ముడు సమాధాన మొసగెను.

ఆనాడు ఠాగూరు స్మారకనిధికి వసూళ్లు చేయు నూచనను గూర్చి మహాత్ముడు మాటాడెను. మే 8 తేదీన ఆనాగా [illegible] మహాత్ముడు ఆగాఖాను భవనమునుండి విముక్తులైన తేదీ. సురాష్ట్ర భవనవాసులు ఒక ప్రత్యేక కార్యక్రమమును నిర్వహింతురు.

శ్రీమతి లీలాలాల్ గాంధి, పరేఖ్, కమలనయన బజాజ్ గారలు నేడు వెళ్లిపోయిరి. (యు. ప్రె.)

రోడ్సుపై ముట్టడి

ఇటలీ, మే 4: మిత్రసేనలు రోడ్సు దీవిపై వెనకి, 3 జర్మన్ స్థానాలను అనేక రీతుల తాము [illegible] ధ్వంసంచేసినవి.

వేవెల్ ప్రభువు

ఇంగ్లండులో పని అయినత్ తరువాతే వస్తారు

లండన్, మే 4: వేవెల్ ప్రభువు ఇండియాకు బయల్దేరటానికి యింకా తేదీ నిర్ణయించుకోలేదని రాయిటరు రాజ్యాంగ విలేఖరికి అధికారరీత్యా యీ వార్తా సమాచారం తెలుపబడెను. వేవెల్ ప్రభువు యిప్పుడో అప్పుడో బయల్దేరనున్నారని సూచిస్తూ వెలువడుచున్న వార్తలు నిరాధారమైనవి. బ్రిటనులో తనపని పూర్తి అయిన తరువాతనే వారు ఇండియాకు బయల్దేరెదరు. అప్పటివరకు ఏ తేదియు నిర్ణయించటానికి వీల్లేదు. (రాయిటరు.)

గాంధిజీ జవాబు

1 వ పేజీ తరువాయి

కల్ల 1942ఆల్లరులకు కాంగ్రెసు నుగాని నన్నుగాని బాధ్యులను చెయ్యటం సబబు కాదు. సర్ ఫిరోజ్‌గారు ఇచ్చిన అంగీకారం [illegible] నా అంతరాత్మగా అరోపణలు చేసినప్పటికీ సరియైన న్యాయస్థానాల్లో వాటిని బుజువు చెయ్యమని సవాలుచేసినా వారెన్నడూ ముందుకు రా సాహసించలేదు.

నెహ్రూ నాతర్వాత అని ఎప్పుడో చెప్పా

తర్వాత నెహ్రూను, నన్ను గూర్చి అతడు చెప్పినమాటలను గూర్చి గుచ్చి అడిగారు. వారసత్వానికి నా వారసుడని పండిత నెహ్రూను గూర్చి ఎప్పుడో ప్రకటించానని నూన్‌గారు తెలుసుకోవాలి. అతన్ని గురించి నా తరువాత [illegible] ఇప్పుడు అతను ముందే ఉన్నాడు. అతను కోరదగింగా అరెస్ట్ చెయ్యటం నా ప్రభుత్వానికి ఇష్టంలేదు. మేమిద్దరం స్నేహితులం, కాని విరోధులం కాము.

మేము ఇద్దరము మానవసేవకులం. ప్రజాసేవా ప్రపంచం ప్రపంచమంతటా వున్నది. అందులో సమ్మర్దమంటూ ఉండటం ఎన్నడూ లేదు. ఈ రంగానికి ఎందరికో స్థానం ఉంది. స్వతంత్ర సంపాదనలో మాకు విభేదాలులేవు. యుద్ధ విరమణలోని మోసపోవద్దని వారు చెప్పారు. అయితే నాకన్న అతను యువకుడవటం [illegible] ప్రయోజనం అతనికి వుంది.

ఫిరోజ్ కొక సవాల్

"నెహ్రూను అతను పరాజయుడని [illegible] తనా నేను [illegible]

పోలెండు తాత్కాలిక ప్రభుత్వం

మికోలాజిక్ ప్రభృతులను చేర్చుకోటానికి స్టాలిన్ అంగీకారం

లండన్, మే 4: పోలెండు తాత్కాలిక ప్రభుత్వంలో లండన్ పోలిష్ ప్రభుత్వపు మాజీమంత్రి మికోలాజిక్ ఆయన యొక్క ముగ్గురు అనుచరులను చేర్చుకోటానికి స్టాలిన్ అనుమతించినట్లు శాన్‌ఫ్రాన్సిస్కోనుండి అందిన సమాచారం ఆంగ్లో రష్యన్ రాజ్యాంగతంత్ర విజయముగా యిక్కడ పరిగణించబడుచున్నది. యం. మికోలాజిక్ ఆతని అనుచరులు లండన్ పోలిష్ ప్రభుత్వంలో లేనప్పటికీ లూబ్లిన్ ప్రభుత్వానికి లండన్ పోలిష్ ప్రభుత్వానికి రాజీకుదుర్చుటకు ప్రయత్నిస్తున్న బ్రిటిషు ప్రభుత్వంయొక్క ప్రాప్యలం [illegible]

వార్త నిరాధారం

పోలిష్ ప్రభుత్వ పునర్నిర్మాణ నష్ట [illegible] లండన్ పోలిష్ ప్రభుత్వపు మాజీ మంత్రి మికోలాజిక్ మాస్కోకు తిరిగి వెళ్లి రష్యా సైనికరాజ్యాధికారులకు ఒక సమాధానం కుదిరిందని వ్యాపించినవార్త నిరాధారమని యీదినం యిక్కడి అధికారరీత్యా ప్రకటించినట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. మికోలాజిక్‌ను అంగీకరించేందుకు స్టాలిన్ కొన్ని షరతులు తెలిపాడట కాని ఆ షరతులు బ్రిటను అమెరికాదేశాలకు అంగీకార యోగ్యంగా లేవు. (రాయిటరు)

పోలెండు ప్రభుత్వ పునర్నిర్మాణము

శాన్‌ఫ్రాన్సిస్కో మే 3: యాల్టా ఒడంబడిక ననుసరించి పోలిష్ ప్రభుత్వమును పునర్నిర్మించుటకు రష్యాగావించిన సూచనలను విచారింప ఈడెన్, స్టెటినియస్, మొలటోవ్ గారలు నేడు మరల సమావేశమైరి. ఇందువిషయమై అమెరికను పత్రికలు నిరాశాపూరితమగు వార్తలు ప్రకటించినప్పటికి పోలిషు ప్రభుత్వ పునర్నిర్మాణము విషయమై ప్రతిష్టంభన యేర్పడలేదనిన్ని, సమస్యను విచారించి పరిష్కరించు అవకాశమింకను కలదనిన్ని శాన్‌ఫ్రాన్సిస్కో సభకు పోలెండు ప్రతినిధి రావచ్చు అవకాశము లేకపోలేదనిన్ని యిచ్చట అధికారులు చెప్పిరి. పోలిష్ ప్రభుత్వ పునర్నిర్మాణ సందర్భమున ఏ పోలిష్ నాయకుల పేర్లను నాయకత్రయము విచారించుచున్నారో తెలుప అధికారులు యిష్టపడలేదు. వవప్పటికి కర్ల కొడవర్ న్యాయమూర్తియును, లండన్ ప్రభుత్వ మాజీ ప్రధానియగు మికోలజిక్ గారి పేరు, వార్సా ప్రభుత్వమునందే చెట్టి, ఇప్పుడు పోలెండులో నున్నట్టి చాలమంది పేర్లు సూచింపబడుచున్నవి.

ఇస్తాను" అని నూన్ గారంటే ఆయన మనోభిలాష నెరవేరుగాక ఆయన అభిలాష నెరవేరడానికి నేనుకూడా దోహదం చేస్తాను.

నాకు మళ్లీ ఒచ్చి అనీ, భాందవుడనీ అనేమాటలపై ఆయన పెద్దమాటలు. చెప్ప వలెనంటే నేను యవ్వనంవచ్చినప్పటి నుంచీ మహాదేవుడు [illegible] పొందనుంటాననిగాని. [illegible] ఈ సంగతి ఆయనకు తెలియకపోవచ్చు. హిందూముస్లిం ఐక్యతానివారణ, సంఘసంస్కరణ సందర్భాల్లో నా నిశ్చితాభిప్రాయాలను పట్టుదలను చూసి, బాంధవులు నన్ను చేరి పోయారు [illegible] పాలకొల్లువునుతివేదని ఫిరోజ్‌గారనటంలో వారు కొంచెం కుశలమైన ప్రదేశంలో ఉన్నవారయ్యారు. నీతి పాలివిషయం, ఎవరుపాలవారు అన్న మాటకు నిర్వచనం ఎవరో చెప్పలేరుగనుక, ఈ విషయమై నా అజ్ఞానాన్ని వెల్లడిస్తున్నా.

నిలకడగా నస్తున్న అబద్ధం

అఖరు ఘడియల్లో వచ్చి గాంధిగారు చెయ్యిచేసుకోకపోతే క్రిప్సు రాయబారం చాలా వరకు సఫలమయ్యేదే అని నూన్‌గారు మరోమాట కూడా జారవిడిచారు. ఒక సారి ఒక అసత్యం బయలుదేరిందంటే అది ఎల్లా ఆగకుండా వస్తూ వుంటుందోనని ఆశ్చర్యం వేస్తుంది. క్రిప్సు రాయబార సంభాషణలు కాంగ్రెసు కార్యవర్గ సభ్యులలో ప్రారంభంగాక ముందు ఎప్పుడో నేను ఢిల్లీ వదిలిపెట్టాను. అంతకన్న ముఖ్యమైన పని నాచేతులో వుంది. అందువల్ల ఆ రాయబారం విషయం నేను పట్టించుకోవటమే మానేశాను.

రంగూనువద్ద పురోగమనం

బర్మా మే 4: రంగూనువద్ద నావలు ఎక్కువగానున్నప్పటికీ మిత్రబలాల పురోగమనం బాగానే సాగుతున్నది. ప్రధాన వరాలు రంగూనులో ప్రవేశించాయి. విశేష యుద్ధస్థావర్గాలు తీసుకున్నవి. [illegible] బర్మా [illegible] మిత్రసైనికులు [illegible]

14 వ సేన రంగంలో పెగు సిటీనగరం నుంచి మిత్రబలాలు రంగూను మీదికి పోతున్నవి.

కృంటీమనిషి తన మిత్రులకు ఆశ్చర్యము గొల్పెను

అతడు తిరిగి ఆటలలో పాల్గొన గల్గుటే కారణము

క్రుశ్చెన్ అతని కీళ్లవాతమును పారద్రోలెను.

ఇదిగో ఒక యువకుని కథ. శానిక ఆటలలో పాల్గొనే అశలేదని అతడు నిశ్చయించుకొనెను. అతడు యెన్ని చికిత్సలు చేసినను, ఒక రోగి యేమీచింగా తనకు మార్గదర్శకుడైనప్పుడు, వ్రాయుచున్నాడు:-

"రెండేండ్ల క్రితం నాకు కాళ్లలో నొప్పులు ప్రారంభించినవి. అంతకంతకు దుర్భరమైనది. ప్రపంచంలో మందులన్ని వాడినాను. లాభంలేక పోయింది. ఒకరోగి క్రుశ్చెన్ సాల్ట్సు వాడమనిమని సలహాయిచ్చాడు. ఒక సంవత్సరం వాడినాను. వెంటనే నా మిశ్రమేను గాని, నొప్పి వాపు క్రమేణ తగ్గినవి. ఆరునెలల్లో నీ కారుడు నడపగలిగినప్పటికి మిత్రులు ఆశ్చర్యపోయినారు. ఈ రోజు చాలభాగం కెన్నిసు ఆడాను. కెన్నిసు ఆటే ఆశ మొదట్లో పనులు పన్నాను."—ఓ. పల్లిపు.

మూత్రపిండం బంపమైన ఆమ్ల అణువులు నీళ్లలో నిలిచిపోవటంవల్ల కీళ్లవాతం యేర్పడుతుంది. వీటిని పోగొట్టే శక్తి క్రుశ్చెన్ సాల్ట్సులో వున్నది. ఈ విధంగా మూత్రపిండములు కల్మషములను యథావిధి పోగొట్టుటకు శక్తి కలిగివుండును.

క్రుశ్చెన్ సాల్ట్సు కెమిస్టులందరి వద్దను, స్టోరులలోను దొరకును.

WANTED.

WANTED FOR THE WEST Godavary Bhimavaram College (2nd Grade) newly affiliated, Principal, Lecturers (one each) in English, Mathematics, Physics, Chemistry, History and Economics and Commercial Subjects, Assistant Lecturers (one each) in Sanscrit and Telugu, Munshi in Urdu and Physical Director.

Applications with qualifications, experience, age, mother tongue and copies of testimonials are to reach the undersigned before 12-5-45. Required applicants are to interview the Committee at their own expense on a date to be intimated to them.

The Principal and the Lecturer in Chemistry or Physics are to join on 1-6-45 and the rest on 1—7—45. Pay according to qualifications etc.

RAYASAM VENKATA RAMIAH,
President,
College Committee.
Bhimavaram, West Godavary Dt.
Dated 1—5—45.

పట్టణ వార్తలు

టేకు వ్యాపార నియమాలు

మదరాసు, మే 4: బర్మా టేకు వ్యాపారం కంట్రోలు నియమాలు వల్ల పలువు చాలకష్టము కలిగించుచున్నవని తెల్పుచు ఆంధ్రవాణిజ్య సంఘంవారు ప్రభుత్వంవారికి వ్రాసిరి. ఘన అడుగు కూ 12 చొ॥న ధర నియమించుట చాలదు. టేకులో అనేకరకాలుండును. బర్మానుండి దిగుమతులులేవు. సరికివచ్చే కలప మిలిటరీకొరకు 1942 నుండి ప్రత్యేకించిరి. ఇంక మిగిలిన కొద్దిపనికి ధర ఎక్కువ చేయకుంటే, వ్యాపారం తగ్గిపోయినందున వర్తకులకు పూర్వంవలె ఖర్చులు భరించి వ్యాపారం నిలుపుకొనుట కష్టం. పైగా టేకు అన్నిరకాలకు ఒకే ధర యుండరాదు. డిప్టీ కంట్రోలరు వర్తకులతో సంప్రదించి ధర నిర్ణయించుట మంచిది.

బర్మాటేకు అనుమతిపత్రాలు లేనివారికి అమ్మరాదని శాసించుటవల్ల, కర్చిలు మున్నగునవి చేసుకొను వర్తకులు, చిన్న వ్యాపారస్థులకు సకాలమున అనుమతిపత్రాలు దొరక్క, పని లేక బాధపడుచుండిరి. కనుక ధరను ఉక్కుకలెనే టేకు వర్తకులు సూచనకేసి పటిమిని పరపు ప్రతివారికి విక్రయింప అనుమతించి, ఇండ్లు కట్టుకొనేవారికి తదితరులకు అనుమతి పత్రాల నియమం నిర్ణయించుట మంచిదని ఛేంబరువారు సూచించిరి.

విద్యాసంస్థలకు కాగితం

మదరాసు మే 4: విశ్వవిద్యాలయములు, విద్యాసంస్థలు రాష్ట్రీయ, కేంద్రప్రభుత్వములచే స్థిరించబడిన విద్యాసంస్థలన్నింటికిని, పేపరుకంట్రోలు (లైసెన్సు, పంపకం) ఆర్డరు 1945 యొక్క 12 క్లాజు నుండి 3 నెలలవరకు మినహాయించినట్లు పేపరు కంట్రోలరు ప్రకటించెను. ఒకే సారి ½ హానుకిగాని నెలకు 6 హానులకు మించిగాని కొనరాదను నియమం వీరికి వర్తించదు.

రాష్ట్ర ఆహారపరిస్థితులు

మదరాసు, మే 4: ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించిరి:—ఏప్రిలు మొదటి పక్షమునందు చంగల్పట్టుజిల్లాలో ఎక్కువగను, యితర జిల్లాలలో సామాన్యముగను వర్షించినది. టిన్నవెల్లిలో వర్షంలేక, అల్పంగా నాటినచేనుకి నష్టం కలిగెను. నూతిసీరు సాగుకొరకు తోడ్పడెను. పంటలు మొత్తంపై బాగున్నవి. కొన్ని జిల్లాలలో కోతలు ప్రారంభమయినవి.

ఆహారధాన్యాలు తగినన్ని నిల్వలో నున్నవి. మార్కెట్లకు సరకు వచ్చింది. అనంతపురం, బళ్లారి జిల్లాలలో నూజె, పశ్చిమగోదావరి, మలబారుజిల్లాలలో మైదా చాలకున్నవి.

బియ్యం 7264 టన్నులు జొన్నలువగయిరా 2068 ట. గోధుమలు 1281 ట. కందులు వగయిరా 3976 ట. ఇతరరాష్ట్రాలనుండి వచ్చినవి.

అనంతపురం, బళ్లారి, కడప, నంబూరు, నెల్లూరు, టిన్నెవెల్లి, మలబారు, నీలగిరి జిల్లాలలో కర్రల యిబ్బంది కలిగెను. తినుసర్కు పైకొనబడుచున్నది. మదరాసులో వంటచెరకు చాలక నెలకు 2వ 4వ వారములందు నిచ్చుచున్నారు.

కేపనింగు సంతృప్తికరంగా అమలు జరుగుచున్నది. కేపనింగున్న ప్రాంతాల గోధుమల ప్రచారం బాగా సాగుచూ, పెల్లుబికి అనుచున్నది.

విజయోత్సవ కార్యక్రమం

మదరాసు ప్రభుత్వంవారు యుద్ధ విజయోత్సవ కార్యక్రమమును నిర్ణయించి, ఆ ప్రకారం జరుపవలసినదిగా జిల్లా అధికారులందరికీ ఉత్తరువులు జేసిరి.

చర్చిలు ప్రధాని పార్లమెంటులో విజయం గూర్చి ప్రకటన వార్త మదరాసులో తెలియగానే, మరుసటి రెండురోజులు పబ్లికు సెలవుదినములుగనుండును. పైవేటు కంపెనీలు కార్యాలయాలుగూడ సెలవు లివ్వవచ్చును. తరువాత వచ్చు ఆదివారం దైవమునకు కృతజ్ఞత తెల్పు ప్రార్థన దినముగా నెంచబడును. ఆనాడు చర్చిలలోను, దేవాలయములందు ప్రార్థనలు జరిగి ఘంటలు మ్రోగించబడును. అమరునాడు సోమవారం సామ్రాజ్యమంతట పబ్లికుసెలవుదినమున ప్రకటించబడును. ఊరేగింపులు, సభలు మున్నగునవి ఆనాడు జరుగును. ఆనాడు బ్యాంకులకు గూడ సెలవుండును. అన్నదానములు, బీదలకు మిఠాయి పంచడం జరుగును.

విజయోత్సవం జరుపునాడు హోటల్సులో యింకోరవస్తువు అదనంగా వండి వడ్డించుటకు అధికారులు అనుమతించి నిబంధనలు సడలించిరి.

ఎగ్మూరు జగన్నాధభక్తసభ

పై సభ యాజమాన్యమున రేపు 6వ తేదీ సాయంత్రం 5-30 గంటకు ఎగ్మూరు కార్పొరేషను బాలుర పాఠశాలలో యీ సభవారు సంగీతప్రదర్శనం జరుపుతారు. శ్రీ సాత్తూరు కృష్ణఅయ్యంగారు సంగీతభూషణం ఆర్. గంగన్నాం (గాత్రం) యస్. మినాక్షిసుందరయ్యరు (ఫిడేలు) రామైకుడి సుబ్బు అయ్యరు (మృదంగం);

బ్రిటిష్ కార్మికపక్షము ఇండియా సమస్య

అమెరికవద్దకు రాయబారం

లండన్, మే 3: ఇటీవల జరిగిన బ్రిటిషు కార్మిక పక్షాన్ని సభలో సోషలిస్టు మెడికలు సంఘంవారు భారత ప్రజల ఆరోగ్యస్థితి చాలా హీనంగా నున్నదని, దానినివారి సహాయ్యం చేయడం అవసరమని ఒక తీర్మానం ప్రతిపాదించారు. భారతదేశమున ప్రజల ఆరోగ్యస్థితి అభివృద్ధిపడచి వారు సుఖంగా నుండటానికి సంపూర్ణ స్వాతంత్ర్యం ప్రసాదించడం అవశ్యకమని సోవర్బీ జిల్లా జనలు లేబరు పార్టీవారు పై తీర్మానానికి ఒక సవరణను ప్రతిపాదించారు. సవరణతోబాటు తీర్మానం కార్మికపక్షసభలో ఆమోదింపబడెను.

ఈ తీర్మానం విషయాలను సంపూర్ణ కార్యదర్శియైన అమెరికి తెలుపటానికి ఒక రాయబారం వారివద్దకు వెళ్లునని రాయిటరు రాజకీయ విలేఖరి తెలుపుచున్నాడు.

ఆ రాయబారంలో ప్రొ. లాస్కి, జేమ్సు గ్రిఫిత్సు, హెచ్ వేల్సు, నోయెల్ బేకర్ మున్నగువారు సభ్యులుగానుంటారు.

(రాయిటరు)

బసంత్‌చంద్ర కేసు

ప్రీవీ కౌన్సిలు అపీలుకు అనుమతిలేదు

న్యూఢిల్లీ, మే 4: బసంతచంద్ర మున్నగు సుమారు నెయ్యిమంది డిటెన్యూల కేసులో ప్రీవీ కౌన్సిలుకు అపీలు చేయటానికి అనుమతిని, ఫెడరలుకోర్టు యీదినం నిరాకరించెను. సుమారు నెయ్యిమంది వ్యక్తుల స్వాతంత్ర్యమునకు సంబంధించిన కేసు కావడంచేత అపీలుకు అనుమతి యివ్వాలని దరఖాస్తుదార్ల న్యాయవాది శ్రీ ఘోష్ గారు వాదించారు. (అ. ప్రె)

నూజవీడు తాలూకా రైతు మహాసభ

నూజవీడు తాలూకా పోతురెడ్డిపల్లిలో ఏప్రిల్ 24న నూజవీడు తాలూకా మహాసభ రైతుమహాసభ అనుమర్ల పూర్ణాకి సీతారామారావుగారి అధ్యక్షతను జరిగింది. సుక్కామల నాగభూషణంగారు సభను ప్రారంభించారు. పేట రామారావుగారు జెండా ఎగరేశారు.

గుడిమీద పిడుగుపడింది

హొస్పేట: ఇటీవల కొద్దిగా వర్షాలు పడుచున్నవి. అనంతశయనం గ్రామంలోని అనంతశయన దేవాలయంమీద పిడుగుపడి కొద్దిగా బీటికలిచ్చింది. చీలింది. ఈ దేవాలయం ప్రాచీనమైనది. విజయనగరం రాజులది.

మందు ప్రయోగం-మూడు చావులు

ఒంగోలు, మే 1: కనపది గ్రామ సమీపంలో దదలవాన తిరునాళ్లలో వ్యాపారం చేసుకోటానికి నున్నారు. ఇద్దరు మంచు పెట్టబడి మరణించారనీ, వారివద్దనున్న వ్యాపారం సామానులు మొదలయునవి ఎవరో తీసుకొని వెళ్లారనీ తెలుస్తున్నది. మూడు కేవలం ఒంగోలు గవర్నమెంటు ఆస్పత్రికి పరీక్షకు తెచ్చారు. పోలీసు దర్యాప్తు జరుగుచున్నది.

జుల్మానాలు-శిక్షలు

బెజవాడ వర్తకులు బి. శ్రీరాములు, టి. వెంకటనారాయణమూర్తిగార్ల నీలింగు లేటుకన్న ఎక్కువధరకు పరువుపుడ్డ అమ్మినందుకు బెజవాడ అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రీటు పైవారికి పండుమాపాయలు జుల్మానా విధిస్తూ తీర్పుచెప్పారు.

పెళ్లి

బెజవాడలో డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి శాస్త్రిగారి కుమారుడు చి॥ గౌరీనాథశాస్త్రికి, బందరు వెంజర్ల వెంకటేశ్వర్లుగారి కుమార్తెనిచ్చి బెజవాడలో వివాహంచేశారు. కవులు, గాయకులు, పండితులు సత్కరింపబడినారు.

ఫతేషావుస్తాను ఉత్సవం

మదరాసు లింగిచెట్టివీధి 266 గృహమునందు 6, 7 తేదీలందు మస్తాను ఉత్సవం జరుగును. హిందువులు, ముస్లిములుగూడ యిందు పాల్గొందురు. 6 తేదీన ఊరేగింపు జరుగును.

నెల్యూమినియం వర్తకులందరు తాము విక్రయించే వస్తువులపై చిల్లర విక్రయం ధర కంట్రోలు ఆర్డరు ప్రకారం వ్రాసి అంటించియుంచాలని డిప్టీ కంట్రోలరు ప్రకటించెను.

ఉద్యోగుల మార్పు

పి. అప్పనాయుడు న్యాయశాఖ కొత్త వన్ని పింఛను కోసం జూను 10 నుండి 6 నెలలు సెలవొసంగబడెను.

విశాఖపట్నంలో సేషనలు వారు ప్రమాదం ఆర్డిను జరు పి. వెంకటరమణయ్యగారు, సెలవొసంగబడెను. వారిస్థానే కే. రామస్వామి నాయుడుగారు నియమింపబడెను.

ప్రిస్కో సభలో ధర్మవర్తనం లేదు

శ్రీమతి విజయలక్ష్మి ప్రకటన

సాన్ ఫ్రాన్సిస్కో, మే 24: సాన్ ఫ్రాన్సిస్కో సభకు వచ్చిన విదేశరాజ్యాల ప్రతినిధుల ఒకరిగా భారతదేశమునకు ప్రాతినిధ్యం వహించనిజనప్రతినిధిగను లేని విషయం శ్రీమతి విజయలక్ష్మిపండిత్ గారు ఈ సభకు విచ్చేసినది. ఆనసభయుంది నిచ్చనా అన్నారు.

ఈ ప్రపంచ భద్రతా సభ చాలా గొప్పదైనదని భారతీయులు ఎక్కడా భ్రమించడంలేదు. ఈ సభలోని పెద్ద రాజ్యాలవారికే అనేక విషయాలలో పొందిక కలియుచుండలేదు. అట్టి సందర్భంలో సత్యమైన ధర్మసూత్రములను ఈ సభవారు అనుసరిస్తారనుట అసంభవం. శాంతి, ధర్మము, నీతి యిపుడే ప్రపంచ శాంతి నిర్మాణమునకు పునాదులు కావలెను.

అంతర్జాతీయ ధర్మసూత్రములను నిరసించపలెననే నియమ నిశ్చయం యీ సభలోని ఈ పెద్ద రాజ్యాల ప్రతినిధులెవ్వరూ సామాదించనలేదు. పైగా అంతర్జాతీయ న్యాయమో అన్యాయమో సమస్యాలేకుండా తమ కార్యం సాధించుట కర్తవ్యంగా పెద్ద రాజ్యాలవారు వ్యవహరిస్తున్నారు. ఇంకొక విషయం. లోను పోలెండు విషయంలో వ్యవహిస్తున్నట్లు నిర్ణయించవలెనని పెద్ద సమస్యను స్థలంలోకూడా ధర్మాధర్మ విచక్షణ లేకుండా స్వలాభాలు చూచుకొని యీ పెద్దరాజ్యాలవారు ప్రవర్తిస్తున్నారు.

ఈ అంతర్జాతీయ సభవల్ల లోకానికి ఏదైనా కించిత్తు మేలు కలుగవచ్చునేమోకాని, ప్రస్తుతం ఈ విషయములో కూడా ఉత్సాహ భరితులనుకుటకు అవకాశం లేదు.

సంత నిషేధించారు

మదనపల్లి, మే 2: ఇక్కడి సంతను ఏప్రిల్ 24 నుండీ రెండ్లు మద్రాసు పబ్లిక్ హెల్తు ఆక్టుక్రింద నిషేధించినట్లు తెలియ జేయబడింది.

ప్లేగు, మళ్లీ

మదనపల్లి, మే 3: నిన్న మళ్లీ కొత్తగా కొత్తవీధిలో ఒకరికి ప్లేగు తగిలిందని, పాతవారు ఇద్దరు మరణించినట్లూ తెలుస్తున్నది.

సంపాదక లేఖలు

నిర్మాణకార్యక్రమం

నిర్మాణకార్యక్రమ ఆవశ్యకతనుగూర్చి భరతఖండములోని దాదాపు సమస్త రాజకీయకక్షులును యేకాభిప్రాయులైయున్నారు. అందులోని పదునేను అంశముల కన్నిటికిని మూలాధారము ఖద్దరు, ఖద్దరుకును ముఖ్యప్రాణము ప్రత్తి. ఇప్పుడు ప్రత్తి తయారైన సమయము. ఎక్కడెక్కడ యీ నిర్మాణ కార్యక్రమమును యీ సేవానిరతులు జరుపదలచుకొన్నారో అట్టి చోట్ల సంవత్సరమునకు కావలసిన ప్రత్తిని నిలవచేసియుంచుకొనవలెను. ప్రత్తిరాట్నము లున్నవారు విత్తులు తీయవలెను. ప్రత్తిగింజల విత్తులు తీసిన మూటిని వాడుట శ్రేష్ఠముకాదు.

వచ్చే సంవత్సరమునకు కావలసిన ప్రత్తిని తమ తమ చేలలో వేసుకొనవలెను. చేల ప్రత్తికన్న చెట్టు ప్రత్తిమేలు మొదటిది యేటేటా వేయవలెను. రెండవది ఒకసారి నాటిన పెక్కు సంవత్సరములవరకు కావలసినంత ప్రత్తి దొరుకుచుండును. వేయదగిన చెట్టు పత్తికి ప్రత్తి, జవప్రత్తి, కొండప్రత్తి, మైసూరు ప్రత్తి కొంతవరకు కంబోడియా. పట్టు ప్రత్తి జవప్రత్తి విత్తనములు చాలచోట్ల దొరకును. మైసూరుప్రత్తి, కంబోడియా ప్రత్తులు ప్రభుత్వ వ్యవసాయశాఖ ఉద్యోగస్థులవద్ద దొరుకును. కొండప్రత్తివిత్తులు ఉత్తరవిశాఖ పట్నం జిల్లాలో శ్రీకాకుళంలో అఖిలభారత చరఖాసంఘము వారివద్ద దొరకవచ్చును. ఆయా చోట్లకు వ్రాసి విత్తులు తెప్పించి, నిల్వయుంచుకొని మృగశిర వానలు పడగానే చెట్ల ప్రత్తి విత్తులు నాటుకోవలెను. పుష్యకార్తె పిమ్మట పొలము ప్రత్తి వేయవలెను.

గొల్లపూడి సీతారామశాస్త్రి,
వినయాశ్రమం.

* * *

రాజమండ్రి నూలు మిల్లు

ప్రభుత్వం వశపరచుకోవాలి

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిలు కార్యవర్గం ఈ 18, 19 లలో శ్రీ వి. వి. రావుగారి అధ్యక్షతన తెనాలిలో సమావేశమైంది. ఉభయ గోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాల ప్రతినిధులు వచ్చారు. రాజమండ్రి స్పిన్నింగు మిల్లు యజమానులు వారిలో వారు కలతలు పెంచుకొని మిల్లుయందు శ్రద్ధ చూపక పోవడంవల్ల, మిషనరీ చెడిపోయి ఆగిపోయి అందులో పనిచేసే కార్మికులు నిరుద్యోగులు కావలసివచ్చింది. కాబట్టి ప్రభుత్వమే యీ మిల్లును వశపరచుకొని ప్రజలకు నష్టము, కార్మికులకు భృతిని కల్పించాలని కోరుతూ, తీర్మానించారు. మద్రాసు ప్రభుత్వోద్యోగుల్ని కలుగజేసుకొని మునిసిపల్ కార్మికుల ఇబ్బందుల్ని తొలగించాలని యీ సభవారు ప్రభుత్వాని కోరారు.

* * *

దౌర్జన్యం

చింతలపూడి తాలూకా ధర్మాజీగూడెం గ్రామంలో శ్రీ రామనవమికి ఊరేగింపు బయలుదేరినది. దేవుని విగ్రహంతోపాటు గాంధీజీ పటం ఉన్న బండికీ జాతీయ జండాలతో బయలుదేరింది. ఊరేగింపు ముందు హరిజనులు కోలాటం వేస్తున్నారు. ఊరేగింపు పూర్తికావచ్చే ముందు కొంతమంది కమ్యూనిస్టులు కర్రలతో బయిటెలతో వచ్చి, బండికి మా ఎర్ర జెండా కూడా కట్టాలి, మాకు మాత్రం దేవుడు లేడా? అంటూ కేకలు వేస్తూ ప్రజలమీదికి దౌర్జన్యంగా వెళ్లారు. ఎట్టి పరిస్థితులలోనూ ఎర్రజెండా, జాతీయజండా పక్కన కట్టటానికి వీలులేదనీ దానికి దీనికి పొత్తుకుదరదనీ నిరాయుధులైన ఊరేగింపు ప్రజలు చెప్పారు. పోలీసు అధికారులు వచ్చి ఎర్రజండా కట్టకుండానే ఊరేగింపు బండిని దేవాలయం దగ్గిరికి చేర్చారు. అని బాపినీడుగారు వ్రాస్తున్నారు.

స్త్రీ శిబిరం

వినయాశ్రమంలో నిర్మాణ కార్యక్రమ స్త్రీలశాఖ ప్రారంభోత్సవం శ్రీమతి భారతీదేవి రంగాగారిచే జరపబడింది. శ్రీమతి పోలింగరు సతి జాతీయపతాకోత్సవం చేశారు. శ్రీ గొల్లపూడి సీతారామ శాస్త్రిగారు రాట్న పూజ చేసి చరఖా ప్రాముఖ్యాన్ని వివరించారు. (స్వ. వి.)

పశు ప్రదర్శనం

రాయదుర్గం తాలూకా కనేకల్లు గ్రామంలో ఏప్రిల్ 28, 29, 30 లలో చిక్కణ్ణస్వామి సంతాన సందర్భంలో పశు ప్రదర్శనం జరిగింది. వి. రంగాచార్యులుగారు ప్రారంభంచేశారు. పబ్లిసిటీ, అగ్రికల్చరల్, నేషనల్ వార్ ఫ్రంట్ శాఖలవారు వారి వారి వస్తుప్రదర్శనాలను చేశారు. జిల్లా కలెక్టరు అధ్యక్షతను జరిగిన సభలో పసువులకు బహుమతులు పంచిపెట్టబడినవి. ఆరోగ్యం, వ్యవసాయం, పశువుల అభివృద్ధికి గవర్నమెంటు ఇచ్చే సలహాల నూ మేళ్లనూ రైతులుపొంది దేశాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఆంధ్రమహాసభ వారు ఇచ్చిన 100 చీరలను కలెక్టర్ గారి భార్య పంచిపెట్టారు.

భీమా ఏజంట్ల సభ

ఆంధ్రదేశీయ భీమాఏజెంట్ల మహాసభ శ్రీ గద్దె రంగయ్యనాయుడు (ఎం. ఎల్. ఏ) గారి అధ్యక్షతను నిన్న జరిగింది. రావుసాహెబ్ నూతి గోవిందరాజులు శ్రేష్ఠిగారు స్వాగతం చెప్పారు. డాక్టరు కూరి సుబ్బరామయ్య శ్రేష్ఠిగారు ప్రారంభం చేశారు. అధ్యక్షులు భీమా అవసరాలను గురించీ, భీమా ఏజెంట్లను గురించీ చెప్పి, 1938 వ సం॥ భీమా కంపెనీ శాసన నిర్మాణానికి ముందు భీమా ఏజెంట్లు దాదాపు నూటికి 75 వంతు కమీషను పొందుతూ ఉత్సాహంగా పనిచేసేవారనీ, పై చట్టం అమల్లోకి వచ్చాక దానిని బంధనలను అనుసరించి వారు విధిలేక పనిచేస్తూ కాలం గడుపుతూ వచ్చారనీ చెప్పారు, 1944 వ సం॥ మొదటిబిల్లు సవరణ చట్టం ఏజెంట్ల కమీషను విషయంలో ఎట్టి భోక్యాన్నీ కలిగించకోని ఉంచలేదు. కేంద్ర ప్రభుత్వంవారు 1944 వ సం॥ శాసనసభయందు ప్రవేశపెట్టి సెలక్టుకమిటీవారి సవరణ సలహాలను పొందిన పిమ్మట ఈ ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో జరిగిన కేంద్ర శాసనసభా సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదమును పొంద ప్రయత్నించి ఏ కారణానో ఉపసంహరించుకొన్న రెండవ సవరణ బిల్లునట్టం మాత్రం భీమాఏజెంట్ల గొంతుకలుకోయ ప్రయత్నించినదని చెప్పారు. సెలక్టు కమిటీవారు అసలు బిల్లునట్టంలోని 40 ఏ. క్లాజును సంపూర్ణంగా మార్చి ఏజెంట్ల కమీషన్లను నూటికి 25, రెండున్నరలకు మార్చటం చూస్తే ఈ భీమాపరిశ్రమను సంపూర్ణంగా చంపటానికి చేసిన ప్రయత్నం అనీ తోస్తున్నది. ఈ సవరణ శాసన సభయందు శాసనం అయితే ఈ వ్యాపారాన్నే వృత్తిగా పెట్టుకొన్న 75 వేల ఏజెంట్ల కుటుంబాలు అన్యాయంగా కష్టపడవలసిన స్థితికి లోను కావలసివస్తుంది అని చెప్పారు.

నూరంపూడి, కనకరాజు, వై. రామబ్రహ్మం, మద్దెల శ్రీరామమూర్తిగారు మొదలయినవారు ఉపన్యసించారు.

భీమాచట్టం 40 వ సెక్షనుకు తలపెట్టబడిన మార్పును, సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీవారి సెలక్టుకమిటీ, జీవిత, తదితర భీమాఏజెంట్లకు ఇంకా కమీషన్ తగ్గించుటకు ఇచ్చిన నివేదికను సభవారు ఖండించారు. ఈ మార్పును విచారణను గతబడ్జెటు సెషనుయందు వాయిదా వేసినందుకు కేంద్ర ప్రభుత్వంవారి చర్యను కొని ఆమూలా వారు తలపెట్టిన మార్పును పూర్తిగా వదలివేయవలెనని కేంద్ర ప్రభుత్వంవారినీ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యుల్నీ సభవారు,కోరారు. భీమాకంపెనీలకు భీమాఏజెంట్లను డైరెక్టరులుగా ఎన్నుకొవనీయకుండాచేసే 1944 భీమా సవరణ చిత్తుచట్టం 47 (ఎ) సెక్షను ఈ సభ తీవ్రంగా ఖండించింది.

మదరాసు రేడియో

మే 7 సోమవారం

(వి. యు. యం, 211 మీ.) ఉ॥ 8-30 మ॥ 1.0 యస్. సీతాలక్ష్మమ్మ (పిడా) మ॥ 2-10 సా॥ 5 30 పి ఏ. పెరియనాయకి మ॥ 2.30 సా॥ 7-15 టి. అర్ సోమసుందర మొదల్యారు మ॥ 3.0 సా॥ 4.30 ఏ. లక్ష్మి రా 8-0 తిరుచినాపల్లిలోవలె పాలఘాటు రామ భాగవతరు రా॥ 10-0 ఢిల్లీనుండి సంగీత ప్రసారం

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-15 జాతీయ పునర్నిర్మాణము విద్యుచ్ఛక్తిగూర్చి తెలుగు ప్రసంగం 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 వి. పి. యల్. ఆరుముగం 8-0 సావిత్రి గణేశన్ రా॥ 8-0 పాలఘాటు రామభాగవతర్ రా॥ 10-5 ఢిల్లీనుండి సంగీత ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, మే 5 :

వేరుసెనగ : (531 పౌ. బా. 1-5 స్వ కోసా గిడ్డంగుల) క్రొత్తరకం మెషిన్ వప్పు తీసిన పెం 56-4-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గండి) 1-కి పెద్ద రకం 140-0-0 ఎరుపు పెప్పర్ (పేర్వాటా ప్రత్యేక) దు 14కు 146 ఇంకాయమూప 38 వీసుగం దర్కు 1-కి 19-2-9 కొబ్బరి కాయలు (పిలో నరకం) 1100-కి 130-0-0 150-0-0 : రెండోరకం కొరమాచేరి 95-0-0. 105-0-0 : ఆముదము (మిల్ డెలివరి) ఎరుపు పెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగండి 190-0-0. పంచదార : కాన్పూరు 52-6-0 53-1-0.

బంగారు, వెండి : నేటి మధ్యాహ్నం 1 గంటకు వరకు 1-కి (చిల్లరధర) 50-12-0 పెట్టా బంగారు తులం 74-13-0. సీమవెండి తులం 100-0 (రెడి) 130-0-0 తులం వెండి 1-కి 1-5-6.

లండన్ వెండి మార్కెటు

లండన్, మే 4:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25½	25½
వాయిదా	25½	25½

బంగారు

మన్నికమైన బంగారుకడ్డీలు ఔన్సు 1-కి
హాజరు ప్. 8-8-0 ప్ 8-8-0

ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్, బొంబాయి.

1944 వ సం॥ డిశంబరు 31-వ తేదీతో అంతమయిన సంవత్సరమున ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ కు రు 2,44,33,000 లకు 11,462 జీవిత భీమాదరఖాస్తులు వచ్చినవి. రు 2,11,00,000 లకు 10,017 భీమాపట్టాలు జారీచేయబడినవి. సంవత్సరాంతమున రు 17,74,53,000 లకు 92,928 పట్టాలు అమలులో నున్నవి. 1944 సం॥న (బోనసు కలుపుకొని) మరణములవలన రు 14,90,000 లకును, పట్టాదారులు జీవించియుండగా గడువు తీరిన పట్టాలు కలవారికి రు 30,30,000 లకును క్లెయిములు చెల్లించిరి. ప్రీమియము ఆదాయము సంవత్సరమునకు 24.7 శాతమైనది. సంవత్సరాంతమున లైఫ్ అష్యూరెన్సు ఫండు రు 6,34,78,000 లుండెను. కంపెనీ ఆస్తుల విలువ రు. 6,67,61,000 లున్నవి. కంపెనీ పెట్టుబడులపైన ప్రస్తుత సాలుసరి వడ్డీ నికరరాబడి ఇంచుమించు 4½% కలిగి ఉంటివి. కంపెనీ పెట్టుబడులన్నియు ఉత్తమరకమైన ఎక్స్ఛేంజి సెక్యూరిటీలలో ఉన్నవి. సొంతపనుల అభివృద్ధి, మితవ్యయముగల పరిపాలన ఎంపైర్ ఆఫ్ ఇండియా ప్రధానాంశములుగా నున్నవి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు

మదరాసు బెంగుళూరుమధ్య రైలు సర్వీసుకుతోడుగా, రోడు సర్వీసుగూడ జతపరిచినందున, ఈ రెండుస్టేషనులమధ్య పార్శెల్సు రవాణాకు విధించిన ప్రతిబంధకము లన్నియు రద్దుచేయబడినవి. పార్శిల్సు ఆఫరు చేసినమాదిరిగా రవాణాకు అంగీకరింపబడును.

మదరాసు, 26—4—45.

టి. స్టీఫెన్సన్,
చీఫ్ కమర్షియల్ మేనేజరు.

బర్మా నడిగడ్డమీదకే

అందోళన కలిగించిన 1944 వేసవికాలము తర్వాత, మనము చాలాదూరము విజయయాత్రను సాగించితిమి. మిత్రరాజ్యములనుండి. వచ్చినతోడిసోదర సైనికులతో కలిసి నిర్విరామముగా భారత సైనికులు యుద్ధమును కొనసాగించి, మధ్య, పశ్చిమ బర్మాలలో జపానువారి రక్షణ స్థానాలపై తుఫాను ముట్టడులు జరిపిరి. వాటికి పార్శ్వభంగమును జరిపిరి. చక్రబంధము చేసిరి. చేసి, వాటిని నాశనము గావించిరి. 80,000 చదరపు మైళ్లకుపైగా బర్మాప్రదేశము జపానువారి దాస్యమునుండి విడిపించబడినది. అంటే, అది బర్మాలో మూడవవంతు దేశము. అంతియే కాదు. జపానువారిలో లక్షమందికిపైగా నష్టము కలిగించిరి. చివరకు జపానువారు ఐరావతిప్రాంత బయళ్లవరకు తరుమబడిరి. ఈ విజయసాధనకు, మిత్రసైనికులు ఎంత శ్రమపడియుండిరో వర్ణించుటకు మాటలు చాలవు, భారత సైనికులు విసుగు విరామము లేనట్టి పర్వతములపైనను, కీకారణ్యములలోను ప్రవేశించిరి. నమ్మశక్యముకాని ఘోరవాతావరణములందు పోరాటము సాగించుచూ, మన సరిహద్దుల సమీపమున యుండుటవలన మన శాంతి భద్రతలకు నిరంతరము ఉపద్రవకారకులగు శత్రువులను తరిమివేసిరి. కాని, జపాను పూర్తిగా, నిశ్చయముగా, ఓడింపబడువరకు ఇండియాపై దురాక్రమణ భయము తగ్గిపోదు. అందుచేత మనమందరము మన సైనికులు జయము ముట్టడులకు బలము చేకూర్చుదము.

ఒక జపాను రక్షణ స్థానమును మన టాంకులతో యొకటి నాశనము చేయుచున్న దృశ్యము. శత్రువులపై పడుటకు సిఖ్ఖులు సిద్ధపడుచున్నారు.

శత్రువులు సమీపించువరకు చాటుగా దాగియున్న మరఫిరంగి దళములోని మన సైనికులు.

అంతిమ విజయమునకు మార్గము

AAA 102

— భారత ప్రభుత్వ సమాచార బ్రాడ్ కాస్టింగ్ శాఖవారి ప్రకటన —

ఇత్తడి పాత్రసామానులు - ధరలు ఇంకనూ తగ్గించ బడినవి.

1945 సం॥ ఫిబ్రవరి 10 తారీకు లాగాయితు ఇత్తడి పాత్ర సామానుల గరిష్ఠ ధరలు ఇంకనూ తగ్గించబడినవి. ప్రభుత్వపు కంట్రోలుక్రింద, అధికముగాతయారై పెద్ద పట్టణములలో ప్రభుత్వపు అనుమతిమీద నియమించబడిన డీలర్లవద్ద అమ్మబడు ఇత్తడి పాత్రలమీద ధరలు ముద్రించబడియుండును. దీనిని బాగుగా గమనించుడు. క్రొత్తధరలు పౌనుకు రూ. 1-10-0 మొదలుకొని 2 రూపాయల వరకుయున్నవి. లోపల బయట మురాదబాద్ కలాయిచేయబడిన మురాదబాద్ పాత్రలొకవ పౌను ఒకటికి రూ. 2-12-0 ఇతర ఇత్తడి పాత్రల గరిష్ఠ ధర పౌను ఒకటికి 2-5-0 దీనికన్న ఎక్కువ ఇవ్వకుడు.


ప్రభుత్వపు అనుమతిని నియమింపబడిన డీలర్ల పేర్లు 1944 సం॥పు ఇత్తడి పాత్ర సామానుల (కంట్రోల్) ఆర్డర్ లో ముద్రించబడినది మేనేజర్ ఆఫ్ పబ్లికేషన్స్ సివిల్ లైన్స్, ఢిల్లీ వీరివద్దనుండి ఒక కాపి ఖరీదుకు కొనవచ్చును. ఇట్లు నియమింపబడిన ఏ డీలరు అయినను ముద్రించబడిన ధరకన్న ఎక్కువ తీసుకొనుటకు ప్రయత్నించిన మీ జిల్లామేజిస్ట్రేటుకుగాని లేదా బొంబాయిలోనుండు కంట్రోలర్ ఆఫ్ సివిల్ సప్లైసుకుగాని రిపోర్టుచేయుడు.

అల్యూమినియమ్ పాత్రసామానులు ధరల కంట్రోలు

1945 సం॥పు అల్యూమినియమ్ పాత్ర సామానుల (కంట్రోల్) ఆర్డర్ మేరకు 1945 సం॥ మార్చి 15వ తారీఖునుండి అల్యూమినియమ్ పాత్రసామానుల ధరలు కంట్రోలు చేయబడినవి. అన్ని విధముల పాత్ర సామానుల గరిష్ఠ ధరలు పౌను ఒకటికి రూ. 2-14-0 మొదలుకొని రూ. 3-8-0వరకు యున్నవి. సరాసరి ధర పౌనుకు రూ. 3-0-0 అంటె తులము ఒకటికి ఒక అణా మూడు పైసలు. కంట్రోలుకు ముందు వీటి ధర పౌనుకు సుమారు రూ. 5-4-0 వుండేది. సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వపు కంట్రోలు క్రింద అల్యూమినియమ్ పాత్రసామానులు ఎక్కువగా తయారై మామూలు డీలర్లచే అన్ని చోట్ల అమ్మబడును. ఈ పాత్రలమీద కంట్రోలు ధరలు ముద్రించబడియుండును. సంవత్సరమునకు సుమారు 5 వేలటన్నుల అల్యూమినియమ్ ఈ పాత్రలు తయారుచేయుటకు ఉపయోగించబడుచున్నది.

నిజమును తెలుసుకొనుడు

మోసాలకు లొంగకుడు


ప్రభుత్వముచే నియమించబడిన ధరకన్న ఎక్కువ ఇవ్వకుడు.

న్యూ ఢిల్లీలోని డిపార్టుమెంటు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లైస్ వారి ప్రకటన

AAA 190—TL

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras